**Special Stories**

## సర్వజిత్ సిలికానాంధ్ర..!

Page: 4




ఆనాటి కార్యక్రమానికి అధ్యక్షులుగా హ్యూస్టను నుండి విచ్చేసిన హాస్య రచయిత, వంగూరి ఫౌండేషను నిర్వాహకుడు వంగూరి చిట్టెన్ రాజు వ్యవహరించారు. ఆయన స్వీయ కవితతో, ఆసాంతమూ చక్కటి హాస్య చతురత నిండిన ఛలోక్తులతో నిర్వహించిన తీరుతో ఆద్యంతమూ సభాప్రాంగణంలో నవ్వులు వెల్లివిరిశాయి. సంప్రదాయ రీతిలో మారేపల్లి శాస్త్రి పంచాగ పఠనం చేసి భవిష్యత్తును హాస్యస్ఫోరక చెణుకులతో వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.

కవిసమ్మేళనం కార్యక్రమంలో కవులు యేడెం మస్తాన్ రెడ్డి ఓంకార తత్వం గురించి, ముంతాజ్ బేగం ప్రవాసంలో తెలుగువారిని గురించి, కూచిభొట్ల శాంతి 'తెల్లవారి గడ్డలో తెలుగు బిడ్డ' గూర్చి స్వీయకతవితలను చదివి అలరించారు. శ్రీప్రఖ్య మధు దుర్గాదేవికి త్రిమూర్తుల వల్ల కష్టాలగూర్చి, తల్లాప్రగడ రావు 'మా ఊరివాడు' గురించి వ్రాసిన కవితలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గుండా శివచరణ్ కావ్య కన్యను గురించి, దారా సురేంద్ర పర్యావరణం గురించిన వ్రాసిన కవితలు శ్రోతలను ఆలోచింపచేశాయి. వేదిక పైనే గాక ప్రేక్షకులలో నుండి కవితా స్ఫూర్తిని వెలికితీయడానికి సిలికానాంధ్ర చిత్రకవిత్వం అనే అంశాన్ని నిర్వహించింది. అందులో భాగంగా మూడు చిత్రాలను చూపి కవితలు వ్రాయమని కోరగా ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించి ఆశువుగా కవితలు వెల్లువెత్తాయి. కవి సమ్మేళనం అనంతరం కార్యవర్గం చిట్టెన్ రాజును 'సిలికానాంధ్ర సాహిత్య భారతి' బిరుదుతో సత్కరించారు.

Pages: -1- -2- -3- 4 -5-